

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 165 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 16, మే 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ధాన్యం కొనుగోలులో.. దారుణాలు !

ధాన్యము కొనుగోలుదారుల దౌర్జన్యాలు

ధాన్యం కొనుగోలు యజమానులు మొండికేస్తున్నారు

రైతులను నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు

సీఎం హెచ్చరించిన స్పందించిన అధికారులు

రైతులను వేధిస్తే గోదాం యజమానులకు లాభమేమిటి

గతంలో క్రిమినల్ కేసులు పెట్టిన పద్ధతి మారడం లేదు

ధాన్యం కొనుగోలు పై అధికారిక వివరాలు వెల్లడించాల్సి ఉంది

రైతులపై వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి

పోలీసులు మాత్రమే రైతులకు అండగా నిలబడుతున్నారు

సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

వేల కొలది యూనిట్ల ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉంది

డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ జై భీమ్ డెస్క్: :

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు మరో కొత్త రకమైన కష్టాలు వచ్చి పడ్డాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల ధాన్యాలు సకాలంలో కొనుగోలు చేయాల్సి ఉండగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు తీవ్రమైన మొండితనాన్ని ప్రదర్శిస్తూ చాలా చోట్ల రైతుల ధాన్యాలు కొనుగోలు చేయకుండా వేధింపులకు గురి చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ఏకంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రైతులను వేధిస్తే సహించేది లేదంటూ హెచ్చరించినప్పటికిని ప్రభుత్వ అధికారులలో చలనం రాకపోవడం భరించరానిదన్నారు.రైతుల పండించుకున్న పంటను రోడ్లపై దార పోసుకొని ఆరబెట్టుకుంటుండగా రైతులను పట్టించుకునే నాథుడే లేదంటూ పెద్ద ఎత్తున విమర్శలు వెల్లె వెతుకుతున్నాయనన్నారు.రైతుల కష్టాలు తీరుస్తూ రైతుల బాధల్లో పాలుపంచుకొని రైతులకు అండగా నిలవాల్సింది పోయి రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా ఆలస్యం చేస్తూ రైతులను బాధలకు గురి చేస్తున్నారని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వేలకొలది యూనిట్ల వరి ధాన్యం పడావుగా ఉందని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పెద్ద సంఖ్యలో బారులు తీరుతూ ధాన్యం కొనుగోలు సమస్యలను పరిష్కరించాలని తీవ్రంగా బాధపడుతూ ఆవేదన చెందుతున్నారని అన్నారు.గ్రామస్థాయి నుండి మొదలుకొని పట్టణస్థాయి వరకు వరి ధాన్యాల

- మిగతా 2లో..

## బండి సంజయ్‌కు భారీ ఊరట..

ఆయనపై ఉన్న పోస్టులన్నీ తొలగించాలని కోర్టు ఆదేశం

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అనుకూలంగా సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు

కుమారుడి పోక్సో కేసుతో ఆయన పేరును ముడిపెట్టొద్దని ఆదేశం

సంబంధిత వీడియోలు, వార్తలను వెంటనే తొలగించాలని స్పష్టీకరణ

గూగుల్, మెటా, ఎక్స్‌తో పాటు పలు మీడియా సంస్థలకు కోర్టు ఆదేశాలు

ఉత్తర్వులు పాటించకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు తప్పవని హెచ్చరిక

2



## బండి సంజయ్ కిందిస్థాయి నుంచి వచ్చారు, కుమారుడి కారణంగా తలవంపులు: సీఎం రేవంత్ రెడ్డి

బండి భగీరథ్ పారిపోవడం తప్పన్న ముఖ్యమంత్రి

బండి సంజయ్ బాధ్యత తీసుకుని కుమారుడిని అప్పగించాలని సూచన

ఈ కేసులో ఎవరిది తప్పో విచారణలో తేలుతుందన్న రేవంత్ రెడ్డి




5

## తెలంగాణలోని ఈ గ్రామంలో గ్యాస్ సిలిండర్లకు పోలీసు కాపలా..!

5

మహబూబ్‌నగర్ జిల్లాలో వంటగ్యాస్ సిలిండర్లకు పోలీసుల భద్రత

## మెట్రోలో సాధారణ ప్రయాణికుడిలా తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

ప్రజా రవాణా వినియోగంపై అవగాహన కల్పించేందుకు మెట్రోలో పయనం

ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని విన్నపం

ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని పిలుపు

6





National Editor GOURAV Award

Certificate of Honour

This certificate is proudly presented to

Mr./Mrs./Dr. Barigela Shiva

Chief Editor / Editor

In recognition of your outstanding and continuous contribution to the field of journalism, your fair, fearless, and people-centric editorial leadership, and your unwavering commitment to democratic values and freedom of expression.

## నిరంతర పోరాటమే మా హక్కు

దేశంలో మోగుతున్న జై భీమ్ సంస్థ ఉద్యమం

డాక్టర్ బరిగెల శివకు మరో అరుదైన గౌరవం లభించింది

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి

గౌరవాలు గుర్తింపునిస్తాయి ఉద్యమాలు భవిష్యత్తును నిర్ధారిస్తాయి

సామాన్యుని ఉద్యమం శక్తికి మించిన ఆయుధం

నిజాయితీతో కూడిన గుర్తింపు గౌరవాన్నిస్తుంది

నిరంతర పోరాటం నిజాయితీగా ఫలితాలనిస్తుంది

5

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# వరంగల్‌లో కేఎంసి నర్సింగ్ కాలేజీలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం






**వరంగల్, 15 మే 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్‌లోని కేఎంసి నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు మరియు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.సుజాత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించడం తప్పనిసరి అని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, లైసెన్స్ లేని వారు మరియు మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. ప్రతి వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. అలాగే విద్యార్థినులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి ఘటనలను ఉపేక్షించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్, సిబ్బంది సభ్యులు పాల్గొనగా సుమారు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# విద్యా వారోత్సవాల సందర్భంగా కేయూలో పుస్తక ప్రదర్శన ప్రారంభం



**హన్మకొండ, 15 మే 2026 (జై భీమ్ న్యూస్)**

జ్ఞాన సాధనకు, పఠనాసక్తి పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర అత్యంత కీలకం అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పరిశోధకులు, పాఠకులను ఉద్దేశించి మాట్లాడుతూ, వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా గ్రంథాలయ వనరుల వినియోగం, సమాచార అన్వేషణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. విద్యార్థులు తమలో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవడంతో పాటు నిరంతర అభ్యాసాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వ కేంద్రాలు మాత్రమే కాకుండా, జ్ఞానాన్ని విస్తరించే ప్రేరణా కేంద్రాలుగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని తమ విద్యా, పరిశోధనా లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. యూనివర్సిటీ లైబ్రరీ మెంబర్ ఇన్‌చార్జ్ డాక్టర్ బి. రాధికా రాణి మాట్లాడుతూ, గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, అందుబాటులో ఉన్న వనరులు, ఓపెన్ యాక్సెస్ రిసోర్సెస్, ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్‌పై విద్యార్థులకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో నూతనంగా వచ్చిన పుస్తకాలు, పరిశోధనా నివేదికలు, వివిధ అంశాలకు సంబంధించిన జర్నల్స్‌ను ప్రదర్శించినట్లు వివరించారు. కార్యక్రమం అనంతరం వైస్-చాన్సలర్ కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి వివిధ విభాగాలను పరిశీలించారు. పాఠకులతో మాట్లాడి గ్రంథాలయ వినియోగంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులను మరింత సమర్థవంతంగా చేరవేయాలని గ్రంథాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రమ, లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్, అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో దారుణాలు

మొదటి పేజీ తరువాయి

కొనుగోలు కేంద్రాలు తరుగు విషయాలలో రైతులను వేధింపులకు గురి చేస్తున్నారని రైతు పండించిన పంటకు తగిన గిట్టుబాటు ధరను చెల్లించడంలో వేధిస్తున్నట్లుగా రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.సీఎం హెచ్చరించిన తర్వాత నైనా అధికారులలో ఒక్కసారైనా చలణం రావాలని అలాంటి ఆనవాళ్లు ప్రభుత్వ అధికారుల దగ్గర ఏమాత్రం కనిపించడం లేదని తీవ్రంగా మందలించారు.రైతును ఆదుకోవాలని మంచి మనసుతో వరి ధాన్యాలు కొనుగోలు చేయాల్సిన కొనుగోలు కేంద్రాల యజమానులు గిట్టుబాటు ధర పేరుతో వేధింపులకు పాల్పడుతూ తరుగు విషయాలతో మరో రకమైన ఇబ్బందులు పెడుతుండటమే కాకుండా పూర్తిగా వరి ధాన్యం ఎండితేనే కొనుగోలు చేస్తామంటూ మొరాయిస్తుండడం, మొండికేస్తుండడం,ఏమాత్రం తగదన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల యజమానులు పెడుతున్న ఇబ్బందులను తట్టుకోలేక రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి పండించుకున్న పంట చేతికి వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాల వద్ద లాభాలు రాకపోవడంతో రైతులంతా తీవ్రమైన నష్టంలో కూరుకుపోతున్నారని గుర్తు చేశారు.గతంలో రైతులను వేధించి రైతులను ఇబ్బందులకు గురిచేసి కొనుగోలు కేంద్రాల చుట్టూ తిప్పుకొని రైతు పండించిన ధాన్యాలతో రాజకీయాలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలపై పెద్ద ఎత్తున క్రిమినల్ కేసులు నమోదు చేయబడినయని అవన్నీ నేడు విచారణలో కొనసాగుతున్నాయని పరోక్షంగా హెచ్చరించారు.అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా ప్రభుత్వం కేటాయించిన (గిట్టుబాటు ధర) రుసుముచ్చొప్పున ధాన్యం కొనుగోలు చేయాల్సిన కొనుగోలు కేంద్రాల యాజమాన్యం ప్రభుత్వం కేటాయించిన రేటు కన్నా తక్కువ రేటుతో కొనుగోలు చేయడానికి రైతులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని గుర్తు చేశారు.పలుకుబడి ఉన్న ఆసాములకు ముందు ప్రాధాన్యతనిస్తూ సామాన్య రైతులను సన్నకారు రైతులను కొనుగోలు కేంద్రాల చుట్టూ తిప్పుకుంటూ తీవ్రమైన వేధింపులకు గురి చేస్తున్నట్లుగా రైతుల మనోవేదనలు గుర్తుచేస్తున్నాయన్నారు.ప్రతి నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు ధాన్యం కొనుగోలు కేంద్రాల చుట్టూ పరిశీలిస్తూ తగిన విధంగా హెచ్చరికలతో కూడిన నియమాలను పెట్టించి రైతులను ఆదుకోవాల్సింది పోయి కొనుగోలు కేంద్రాలను పరిశీలించకుండా రాజకీయపరమైన పనులలో తీరికపాటి సమయం లేకుండా గడుపుతున్నారని వాళ్లంతా ఉన్న పాటుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన కోసం రోజువారి దినచర్యలో భాగంగా సమయం కేటాయించుకోవాలని ఆ విధంగా రైతులకు భరోసాను కల్పించాలని గుర్తు చేశారు.ఋతుపవనాలు సమీపిస్తున్న సందర్భంలో వర్షాలు పడే ఆస్కారం ఉన్నందున రైతుల ఎదుర్కొంటు ఇబ్బందులు ఏ విధంగా అధిగమించుకోవాలో తెలియక సతమతమవుతున్నారని గుర్తు చేశారు.ప్రభుత్వ అధికారుల పరిస్థితి నైతే చెప్పవసరం లేదంటూ తీవ్రంగా హెచ్చరించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులంతా ఏసీలకే పరిమితమైపోయి రైతుల కష్టాలను పట్టించుకున్న పాపాన పోలేదని హెచ్చరించారు.రైతులు పడుతున్న వేదనను దగ్గరుండి చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఉన్నప్పటికీని కార్యాలయాలు వదిలి బయటకు రాకపోవడం వల్ల రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు.గతంలో రైతుల కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్లు స్వయంగా పరిశీలన చేస్తుండడమే కాకుండా రైతుల సమస్యలను దగ్గరుండి పరిష్కరించి కొనుగోలు కేంద్రాలను సక్రమమైన పద్ధతిలో నడపబడే విధంగా హెచ్చరించే వారిని గుర్తు చేశారు.ప్రస్తుతం కొంతమంది కలెక్టర్లు రైతులపై ప్రేమతో రైతులపై మమకారంతో రైతులపై అభిమానంతో కొనుగోలు కేంద్రాలపై ఉక్కు పాదం మోపుతున్నప్పటికిని అలాంటి ఒత్తిళ్లను ఏమాత్రం పట్టించుకోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల యజమాన్యాలు రైతు సమన్వయ కమిటీలతో ఒప్పందాలు కుదుర్చుకొని రైతుల జీవితాలపై రాజకీయాలు చేస్తున్నారని హెచ్చరించారు.చాలా చోట్ల కొనుగోలు కేంద్రాలు లేకున్నప్పటికిని ధాన్యం కొనుగోలు జరిగిందంటూ లెక్కలేసుకొని ప్రభుత్వాధికారిక బిల్లుల రూపంలో అధికారులతో పాటు ధాన్యం కొనుగోలు యజమానులు ఒక్కటై ప్రభుత్వ సొమ్మును వ్యాపారం చేస్తున్నారని తీవ్రంగా మందలించారు.అటువంటి అసత్యపు కొనుగోలు కేంద్రాలపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి తెలిపారు.మంత్రులు ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రైతుల ధాన్యం కొనుగోలు చేస్తున్న వివరాలను ప్రతి కొనుగోలు కేంద్రం ఆధారంగా లెక్కలు తీసుకొని కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వాలు చెల్లిస్తున్న ఆదాయాన్ని లెక్కల రూపంలో పరిశీలిస్తూ ప్రభుత్వ సొమ్మును పొదుపు చేయాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు.రైతుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామంటేనే ఎవరికి అనుమానం రాదనే భ్రమలో విపరితమైన దారుణాలకు పాల్పడుతున్న సందర్భాలు లేకపోలేదని తీవ్రంగా హెచ్చరించారు. అన్నింటికి మించి రైతు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాల్సిన బాధ్యతను తీసుకోవాల్సిన ప్రభుత్వాలు అధికారులు గ్రామస్థాయి కార్యదర్శులు తీవ్ర నిరసత్వాన్ని ప్రదర్శించడం వల్ల సకాలంలో రైతులు పండించిన ధాన్యం సరైన పద్ధతిలో కొనుగోలు చేయబడక తీవ్రమైన జాప్యం చేయబడుతూ ఉన్నందున రైతులు పండించిన పంటకు లాభం రావడం లేదని బాధ వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి గాని ప్రభుత్వ అధికారులకు గాని రైతు కొనుగోలు కేంద్రాల యజమాన్యాలకి గాని రైతులకు లాభం చేయాలనే సదుద్దేశం కలిగి ఉంటే రైతులను ఇంతలా వేధిస్తూ ఇబ్బందుల పాలు చేసే వాళ్ళు కారని గుర్తు చేశారు.ప్రభుత్వమే ధాన్యం కొనుగోలుకు అధికారికంగా నిధులు మంజూరు చేస్తున్నప్పుడు రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వాధికారులకు గాని రైతు కొనుగోలు కేంద్రాలకు గాని సందేహాలు ఎందుకు అంటూ తీవ్రంగా మందలించారు.వాటితోపాటు సన్నధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం బోనస్ ప్రకటించిన విధానాన్ని ప్రభుత్వ అధికారులు అప్పుడే మర్చిపోయారని కనీసం వాటిని ప్రస్తావనలోని కూడా తీసుకురావడం లేదని తీవ్రంగా హెచ్చరించారు.రైతులకు భరోసా కలిపించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమగుతున్నదని దాని ప్రభావం పెద్ద ఎత్తున ప్రభుత్వంపై పడుతుందన్న సంగతిని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలని సూచించారు.రైతులపై అన్ని తెలిసే పొరపాటులకు పాల్పడుతున్నారని ప్రభుత్వ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు.రైతుల హృదయాలను గాయపరుస్తూ రైతులు పండించిన ధాన్యాలకు ఆర్థికమైన లాభాలు రాకుండా చేస్తున్న మధ్యవర్తులను దళారి వ్యక్తులను కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఏ మండల కేంద్రంలో చూసిన రైతుల సమస్యల పట్ల కొనుగోలు కేంద్రాల చుట్టూ లెక్కలేనని సార్లు ప్రదక్షిణలు చేస్తూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ రైతులకు అండగా నిలబడుతున్నది మాత్రం పోలీసులేనని కరాకండిగా చెప్పారు.ఎక్కడ చూసినా రైతులు వాళ్లకు జరుగుతున్న అన్యాయాల పట్ల పోలీసులను ఆశ్రయిస్తున్న సందర్భాల్లో పోలీసు అధికారులు తక్షణం స్పందిస్తూ కొనుగోలు కేంద్రాలపై కొరడా జుపిస్తూ భయపెట్టించైన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చొరవ చూపుతున్నారని కొన్ని స్టేషన్లలోనైతే ఏకంగా కేసులు కడుతున్నారని వాటి వల్ల రైతులకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని గుర్తు చేశారు.పోలీసులు చొరవ చూపి రైతు ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా తీవ్ర కృషి చేస్తున్న ప్రతి మండల కేంద్రంలో రైతులు ఎంతో ఆనందంగా ఉంటున్నారని ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్థాయి సెక్రటరీలు చేయాల్సిన పని పోలీస్ అధికారులు అదనపు పని భారంగా భావించకుండా రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ రైతు సమస్యలు వాళ్ల సమస్యలుగా భావిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న తీరు వివరించరానిది అన్నారు.రైతుల కష్టాలకు అండగా నిలుస్తున్న ప్రతి పోలీస్ అధికారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని తెలిపారు.ఇకనైనా ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యం వహించకుండా కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ రైతులకు సకాలంలో లాభాలు చేకూర్చబడే విధంగా మేలు చేయాలని సూచించారు.

# నిరంతర పోరాటమే మా హక్కు

**దేశంలో మోగుతున్న జై భీమ్ సంస్థ ఉద్యమం**
**డాక్టర్ బరిగెల శివకు మరో అరుదైన గౌరవం లభించింది**
**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి**
**గౌరవాలు గుర్తింపునిస్తాయి ఉద్యమాలు భవిష్యత్తును నిర్ధారిస్తాయి**
**సామాన్యుని ఉద్యమం శక్తికి మించిన ఆయుధం**
**నిజాయితితో కూడిన గుర్తింపు గౌరవాన్నిస్తుంది**
**నిరంతర పోరాటం నిజాయితీగా ఫలితాలనిస్తుంది**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

అణిచివేత అధికమైతే ఉద్యమం ఎగిసిపడుతుందని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివకు దక్కిన అరుదైన గౌరవం ప్రత్యక్షంగా చేసి నిరూపించింది.దేశంలో మారుమోగిపోతున్న జై బీమ్ నినాదం ఉద్యమరూపాన్ని విస్తృతం చేయడమే కాకుండా నిజాయితీని కనపరుస్తున్న వ్యక్తులను శక్తులుగా తయారు చేస్తూ సమాజంలో తలెత్తుకొని తిరగ్గలిగే వ్యక్తులను, శక్తులుగా తయారుచేసి సమాజంలో గౌరవాలను పెంచుతుంది.దేశవ్యాప్తంగా ప్రజా సమస్యల పట్ల ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలను చేస్తూ ఇక నిలబడుతున్న డాక్టర్ బరిగెల శివను మరో అవార్డు వరించింది.జాతీయ ఎడిటర్ గౌరవ అవార్డు దక్కడం మరో శుభ సూచకం.ఆల్ ఇండియా సంపదక్ సంగ్ తెలంగాణ రాష్ట్రానికి చెందిన డాక్టర్ బరిగెల శివ జర్నలిస్టుగా జై భీమ్ సంస్థ పత్రిక యజమానిగా ప్రజాస్వామ్య రక్షణలో భాగంగాడిన జర్నలిజాన్ని చాటచెప్పుతూ సమాజంలో అంకిత భావం పేద ప్రజల పక్షాన పాటలు చేస్తున్నందుకుగాను ఇలాంటి గౌరవం దక్కడం ఆనందదాయకం.

**దేశ రాజధాని దాకా మార్మోగిన తెలంగాణ గొంతు...**

**జాతీయ స్థాయిలో డాక్టర్ బరిగెల శివకు అరుదైన గౌరవం!**

ప్రజల పక్షాన నిర్భయంగా కలం పట్టి... అణగారిన వర్గాల ఆవేదనను దేశానికి వినిపిస్తూ... దళిత,బహుజన సమాజ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివకు ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఎడిటర్ గౌరవ అవార్డు లభించింది. ఈ జాతీయ పురస్కారా ఘనంగా ప్రదానం చేసింది. జర్నలిజం అంటే అధికారాలకు వంగిపోవడం కాదు... ప్రజల తరఫున ప్రశ్నించడం అని తన రచనలతో, పోరాటాలతో నిరూపించిన డాక్టర్ బరిగెల శివ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువస్తూ, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భయపడని స్వరం, అమ్ముడుపోని కలం, అణచివేతకు ఎదురొడ్డి నిలిచే ధైర్యం ఆయన జర్నలిజానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయి.గ్రామీణ సమస్యల నుంచి దళితులపై జరుగుతున్న అన్యాయాల వరకు... అధికార వ్యవస్థ నిర్లక్ష్యాల నుంచి రాజకీయ మోసాల వరకు... ప్రతి అంశంపై నిర్భయంగా స్పందిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆయనకు ఈ అవార్డు రావడం పట్ల తెలంగాణ వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. పలువురు సామాజిక ఉద్యమకారులు,జర్నలిస్టులు,




మేధావులు మాట్లాడుతూ "ఇది కేవలం ఒక వ్యక్తికి వచ్చిన అవార్డు కాదు... ప్రజల కోసం పోరాడే ప్రత్యామ్నాయ జర్నలిజానికి వచ్చిన జాతీయ గౌరవం" అని పేర్కొన్నారు. "కలం అమ్ముకోలేదు... నిజం వదల్లేదు... అందుకే దేశం గౌరవించింది" అంటూ సోషల్ మీడియాలో డాక్టర్ బరిగెల శివ గారిపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# ర్యాగింగ్ నిర్మూలనే ప్రధాన లక్ష్యం








**ర్యాగింగ్ యువత జీవితాలను శాసిస్తుంది.**
**ర్యాగింగ్ భూతంపై రాజీలేని పోరాటం చేయాలి.**
**యువతను కాపాడుకోవాలి.**
**ర్యాగింగ్ పై విస్తృతస్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి.**
**విద్యాసంస్థలలో విపరీతంగా పెరిగిపోతున్న ర్యాగింగ్.**
**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దెబ్బతీస్తుంది.**
**ర్యాగింగ్ మనస్థాపంతో ప్రాణాలు కోల్పోతున్న విద్యార్థులు.**
**విద్యార్థులు మనోధైర్యం వీడకూడదు.**
**కేయూ ఈసీ మెంబర్ డాక్టర్ అనిత రెడ్డి.**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని- ఆన్టి రాగింగ్ కమిటీ మెంబర్, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. శుక్రవారం కే.ఎం సీ. నర్సింగ్ కాలేజీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సునిత అధ్యక్షతన ఆన్టీ రాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా అనురాగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, మట్టేవాడా సీఐ, షీటీం ఎస్ఐ స్వాతి, ట్రాఫిక్ సిఐ సుజాత,రామారావు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అతిథులు పలు చట్టాలపై ,పలు అంశాలపై విద్యార్థులకు అర్థం అయ్యేలా అవగాహన కల్పించారు, రాగింగ్ కి పాల్పడితే చట్టపరమైన శిక్షలు తప్పవని, రాగింగ్ మానసిక, శారీరక, ఎమోషనల్ గా లేదా ఇంకేరకంగా ఇతరులను ఇబ్బంది పెట్టినా రాగింగ్ కిందకే వస్తుందని, ఒకరిని ఇబ్బంది పెట్టి ఆనంద పడే వారు మనుష్యులు కాదని అన్నారు, రాగింగ్ చేసేవారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, విద్యావ్యవస్థలలో విద్యార్థులకు రోజువారి విద్యాభ్యాసాన్ని అభ్యసించడానికి తీవ్రమైన అవరోధాలు ఆంన్టీ ర్యాగింగ్ రూపంలో ఏర్పడుతున్నాయని తెలిపారు.అల్ప సంతోషాల కోసం ర్యాగింగ్ ప్రయోగాలను విద్యార్థుల వ్యక్తిగత జీవితాల్లోనికి ఆహ్వానించడం వల్ల ఉన్నత విద్యా లక్ష్యాలను ఏమాత్రం చేరుకోలేమని గుర్తు చేశారు.ర్యాగింగ్ చట్టాలు ఎంతో కఠిన తరంగా ఉంటాయని వాటిని తెలిసి చేసిన తెలియక చేసిన ర్యాగింగ్ ప్రమాదం విద్యార్థుల జీవితాలను శాసిస్తుందన్న సంగతిని ప్రతి విద్యార్థిని విద్యార్థి గుర్తించాలని తెలిపారు.విద్యార్థులు మానసికంగా ధైర్యంగా ఉండడం కోసం ఉన్నతమైన జీవిత లక్ష్యాలను ముందు పెట్టుకొని చదువుకోవాలని సూచించారు.జూనియర్ సీనియర్ అనే భేదాభిప్రాయాలు లేకుండా ఒకరికొకరు ఆప్యాయతతో ఉండాలని తెలుపుతూ.ర్యాగింగ్ పాల్పడుతున్న విద్యార్థులు ఎంతటి తీవ్రమైన శిక్షలను ఎదుర్కొంటున్నారో ప్రతి ఒక్కరు గుర్తించి జీవిత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.చెడు వ్యసనాలకు బానిసై మత్తు పదార్థాలకు బనిసలై ఎంతో మంది తమ జీవితాలను నాశనము చేసుకుంటున్నారని వాటి బారిన పడవద్దని, ప్రతి కాలేజీ లో ఆంటీ రాగింగ్ కమిటీ, పోష్ ఇంటర్నల్ కమిటీలను ఏర్పాటు చేయాలని , పిల్లలు ఏ ఇబ్బందులు ఎదుర్కొంటున్న 100 కి లేదా ఆంటీ రాగింగ్ కమిటీకి ఫిర్యాదు చేయాలని అతిధులు తెలియచేసారు, కాలేజీ ప్రిన్సిపాల్ సునిత, ఫాకల్టీ , షీటీం సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు, అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, సిఐ సుజాత, ఎస్.ఐ స్వాతి ఆంటీ రాగింగ్ పోస్టర్ ఆంటీ డ్రగ్ ఎబ్యూస్, షీటీం పోస్టర్లు ఆవిష్కరించారు.

# చింతగట్టు గ్రామంలో రాకేష్ జ్ఞాపక నిర్మాణం కూల్చివేత

**కుటుంబ సభ్యుల ఆవేదన**

**హసన్ పర్తి, 15 మే 2026(జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా చింతగట్టు గ్రామంలో బూర రాకేష్ జ్ఞాపకార్థం ఇంటి ఆవరణలో నిర్మిస్తున్న స్థూపాన్ని పోలీసులు శుక్రవారం కూల్చివేశారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం మే 21న గుండెకోటులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సిపిఐ మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు చింతగట్టు గ్రామానికి చెందిన బూర రాకేష్ మరణించాడు. అతని జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు తమ ఇంటి ప్రాంగణంలో విగ్రహం ఏర్పాటు కోసం పిల్లర్, గద్దె నిర్మాణం చేపట్టారు. శుక్రవారం ఉదయం పోలీసులు ఇంటికి చేరుకుని నిర్మాణాన్ని అడ్డుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ కుమారుడి మృతదేహాన్ని అప్పట్లో ఇవ్వలేదని, కనీసం చివరి చూపు కూడా దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు జ్ఞాపకార్థం నిర్మాణం చేయడాన్ని కూడా అడ్డుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. నిర్మాణాన్ని కూల్చివేస్తే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామని రాకేష్ తండ్రి బూర బాబు హెచ్చరించినట్లు సమాచారం. గడ్డి మందు తాగేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను చిన్నారులతో సహా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.




తర్వాత నిర్మాణంలో ఉన్న గద్దె, పిల్లర్‌ను జేసీబీతో కూల్చివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనను ప్రశ్నించిన స్థానికులను పోలీసులు అక్కడి నుంచి పంపించినట్లు సమాచారం. అనంతరం కుటుంబ సభ్యులను హసన్‌పర్తి మండలానికి తీసుకెళ్లి ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిసింది. ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు మీడియా ఎదుట విలపిస్తూ తమ గోడును వెల్లడించారు. ఈ ఘటన సమయంలో రాకేష్ తండ్రి బూర బాబు, తల్లి సరూప, అన్న రాజు, వదిన రేఖ పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణలో మాక్ డ్రిల్స్ స్పందన కీలకం

**దాసరి హరిచందన ఐఏఎస్, కార్యదర్శి, రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్**





**హన్మకొండ, 15 మే 2026 (జై భీమ్ న్యూస్)**

వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయం, త్వరిత స్పందన ఎంతో అవసరమని, ఆ దిశగా మాక్ డ్రిల్స్ కీలక పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రెవెన్యూ విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన ఐఏఎస్ పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ మేజర్ జనరల్ సుధీర్ బాహల్, రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, పలు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మే 18న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి మాక్ ఎక్సర్‌సైజ్‌ల ఏర్పాట్లపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి హరిచందన మాట్లాడుతూ, 2025 డిసెంబర్‌లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ విపత్తు పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడంతో పాటు అత్యవసర సేవల త్వరిత స్పందనకు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఉన్న లోపాలను గుర్తించడంలో, భవిష్యత్తు విపత్తుల సమయంలో మరింత సమర్థవంతంగా పనిచేసే విధంగా శాఖలను సిద్ధం చేయడంలో సహాయపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ మాట్లాడుతూ, మే 18న నిర్వహించనున్న మాక్ ఎక్సర్‌సైజ్‌లలో దాదాపు 60 శాఖలు, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు పాల్గొంటాయని తెలిపారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్.డి.ఎం.ఎ) సహకారంతో తెలంగాణ రాష్ట్రం 2025 డిసెంబర్‌లో వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై తొలిసారిగా మాక్ డ్రిల్స్ నిర్వహించిందని, దీని వల్ల విపత్తుల సమయంలో శాఖల సమన్వయం, స్పందన వ్యవస్థ బలోపేతం అయ్యిందని చెప్పారు. 2026 సంవత్సరానికి సంబంధించి 13 జిల్లాల్లో వరదలపై, ఐదు జిల్లాల్లో పారిశ్రామిక ప్రమాదాలపై, నాలుగు జిల్లాల్లో అటవీ అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. న్యూఢిల్లీ నుంచి వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న ఎన్.డి.ఎం.ఎ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ (రిటైర్డ్) మాట్లాడుతూ, వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, అటవీ అగ్ని ప్రమాదాల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల పాత్రలు, బాధ్యతలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర స్థాయి మాక్ డ్రిల్స్ నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రజెంటేషన్‌లో అంతర్-శాఖ సమన్వయం, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్ మార్గదర్శకాలు, సహాయ శిబిరాల ఏర్పాటు, ఆసుపత్రుల సంసిద్ధత, అటవీ అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై వివరంగా చర్చించారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జీడబ్ల్యూఎంసీ కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ భూక్య సంజీవ్, డీడబ్ల్యూఓ విశ్వజ, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, జీడబ్ల్యూఎంసీ అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ లింగం, ఎస్డీఆర్ఎఫ్ అధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

# మడికొండలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించిన పోలీసులు

**వరంగల్, 15 మే 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**


వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ సూచనల మేరకు మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. మడికొండ సెంటర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు ప్రస్తుతం జరుగుతున్న చైన్ స్నాచింగ్ ఘటనలపై అవగాహన కల్పించారు. రోడ్డుపై వేగంగా బైక్‌లపై సంచరించే అనుమానాస్పద వ్యక్తులను గమనించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి, ఎలాంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనరాదని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఏదైనా ఆపద లేదా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, లేదా అత్యవసర సహాయ నంబర్ 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 18న ధర్మావాణి కార్యక్రమం

**రామక సునీత, వరంగల్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్**




**వరంగల్, 15 మే 2026 (జై భీమ్ న్యూస్)**

దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించిన ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ నెల 18న "ధర్మావాణి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ రామక సునీత తెలిపారు. హైదరాబాద్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. దేవాదాయ శాఖకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలు ఉన్న ప్రజలు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అందిన అర్జీలను పరిశీలించి సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహాయ కమిషనర్ రామక సునీత విజ్ఞప్తి చేశారు. అలాగే వరంగల్ జిల్లా పరిధిలోని సంబంధిత అధికారులకు ఈ కార్యక్రమంపై ఇప్పటికే సమాచారం అందజేసినట్లు తెలిపారు.

# పుస్తక పఠనంతోనే నిరంతర విజ్ఞానం సాధ్యం

**అదనపు కలెక్టర్ వై.వి. గణేష్**




**వరంగల్, 15 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికల 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శుక్రవారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వై.వి. గణేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పుస్తక పఠనంతోనే నిరంతర విజ్ఞానం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాంతాల్లోని గ్రంథాలయాలను నిరంతరం సందర్శిస్తూ పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఆధునిక యుగంలో మొబైల్ ఫోన్ల వినియోగం పెరిగి గ్రంథాలయాల ప్రాధాన్యత తగ్గుతున్నప్పటికీ, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, స్వామి వివేకానంద వంటి మహనీయులు గ్రంథాలయాల ద్వారానే జ్ఞానాన్ని సంపాదించి గొప్ప వ్యక్తులుగా ఎదిగారని తెలిపారు. వారి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, యువత కూడా వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. జిల్లా విద్యాధికారి రంగయ్యనాయుడు మాట్లాడుతూ, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవడం ద్వారా ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తక పఠనం వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంఈఓ ఎస్. వెంకటేశ్వరరావు, మట్టెవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. అరుణ, సిబ్బంది ఎం. చిన్నబాబు, లలిత, రజితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలుశిక్ష

**కాజీపేట, 15 మే 2026(జై భీమ్ న్యూస్)**




వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, అదనపు డీసీపీ (ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ రావు సూచనలతో, ఏసీపీ ట్రాఫిక్ టి. సత్యనారాయణ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మొత్తం 28 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిలో ముగ్గురు మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు గుర్తించిన పోలీసులు వారిని గౌరవ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజశేఖర్ రెడ్డి ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం రాచమల్ల చిన్నా (తండ్రి చంద్రయ్య), ముద్దమల్ల శ్యాంబాబు (తండ్రి సమ్మయ్య), బండారి ఆనంద్ (తండ్రి డేవిడ్)లకు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. ఈ వివరాలను కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ పి. వెంకన్న తెలిపారు.

# మంగసూలి గ్రామం 6వ వార్డులో మురుగునీటి సమస్య

## అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

**బెళగావి జిల్లా జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్రం బెళగావి జిల్లాకాగవాడ తాలూకా, మంగసూలి గ్రామ పంచాయతీ పరిధిలోని 6వ వార్డు ఎస్.సి. కాలనీలో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి నివాసి అయిన రోహిణి రోహిదాస్ భండారే ఇంటి గోడ పక్కనే మురుగునీటి పైపులైన్ నిర్మించడం వల్ల నీరు లీక్ అవుతూ, ఇంటి గోడలు తడిసి పోతున్నాయి.




**ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు:**

ఈ విషయమై బాధితులు మంగసూలి గ్రామ పంచాయతీ, కాగవాడ తాలూకా పంచాయతీ మరియు తహసీల్దార్‌కు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, కర్ణాటక మహిళా కమిషన్ అధ్యక్షురాలు శ్రీమతి నాగాలక్ష్మి చౌదరి పంచాయతీ అభివృద్ధి అధికారులకు (పీడీఓ) ఫోన్ చేసి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడమే పరిపాలన యంత్రాంగం మౌనానికి నిదర్శనమని స్పష్టం చేస్తోంది.

**పోలీస్ సంక్షేమ అభివృద్ధి సంస్థ ఘటనా స్థలాన్ని పరిశీలించింది:**

బాధితుల ఆక్రందనలు విన్న కర్ణాటక పోలీస్ సంక్షేమ అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బి.హెచ్. జమాదార్ ఆదేశాల మేరకు, అథాని యూనిట్ అధికారులు ప్రవీణ్ నాయక్, అనిల్ భమనే, శరణప్ప షిండే మరియు ఎం.ఎం. శర్మ ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. తరువాత మాట్లాడుతూ ప్రవీణ్ నాయక్ ఇలా అన్నారు, "పైప్‌లైన్‌ల ద్వారా నీటిని పబ్లిక్ డ్రెన్‌లోకి వదలడానికి అనుమతించకపోవడం సరికాదు. డ్రైనేజీ అనేది ప్రజా ఆస్తి, ఇక్కడ ప్రతి ఒక్కరికీ సమాన ప్రాప్యత ఉండాలి. ఈ విషయాన్ని పీడీఓ సంజయ్ సూర్యవంశీతో





చర్చించాము మరియు సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశాము." అని అన్నారు.

**బాధితుల డిమాండ్:**

"మా ఇంటి టాయిలెట్ నీటిని, రోజూ వాడే నీటిని మురుగు కాలువలోకి వదలడానికి అనుమతించడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కేవలం హామీలు మాత్రమే ఇస్తున్నారు కానీ న్యాయం చేయడం లేదు. ఒకవేళ గోడ కూలి విపత్తు సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారు?" అని రోహిణి భండారే ప్రశ్నించారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పరిపాలన శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఆ నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేశారు.

# పెన్షన్ కోసం చేపల వేటకు సిద్ధమైన మత్స్యకారులు

**వరంగల్, 15 మే 2026 (జై భీమ్ న్యూస్)**



వేసవిలో చేపల సమృద్ధి వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని చేపల వేటను ప్రారంభించేందుకు మత్స్యకారులకు జిల్లా మత్స్యశాఖ అధికారులు అనుమతులు జారీ చేశారు. వరంగల్ జిల్లా పరిధిలోని మత్స్యకారుల సంఘాలకు చెందిన సభ్యులకు ఈ నెల 13వ తేదీ నుంచి దశలవారీగా చేపల వేట పట్టేందుకు అనుమతులు మంజూరు చేసినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి తెలిపారు. మొదటి విడతలో సుమారు 300 చెరువుల్లో చేపల వేటకు అనుమతులు ఇవ్వగా, మిగతా 200 చెరువులకు మే 25, 2026 నాటికి, మరో 206 చెరువులకు జూన్ నెలాఖరులోగా పూర్తి అనుమతులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. చెరువుల్లో చేపల వేట సమయంలో మత్స్యకారులు పలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రమే చేపల వేటకు అనుమతి ఉంటుందని తెలిపారు. చేపలు పట్టే సమయంలో మత్స్యకారులు తప్పనిసరిగా పడవల్లోనే ఉండాలని, ఈత కొట్టడం లేదా నీటిలోకి దిగడం నిషేధమని హెచ్చరించారు. అలాగే చెరువుల్లో ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మత్స్యకారులు లైఫ్ జాకెట్లు ధరించాల్సిందిగా సూచించారు. వేట సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా సంబంధిత సంఘాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు గ్రామస్థాయిలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని, స్థానిక అధికారులు మరియు గ్రామ పెద్దల సహకారంతో చేపల వేట కార్యక్రమాలను నిర్వహించాలని మత్స్యశాఖ సూచించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ చర్యలతో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బండి సంజయ్ కిందిస్థాయి నుంచి వచ్చారు, కుమారుడి కారణంగా తలవంపులు: సీఎం రేవంత్ రెడ్డి

**బండి భగీరథ్ పారిపోవడం తప్పన్న ముఖ్యమంత్రి**
**బండి సంజయ్ బాధ్యత తీసుకుని కుమారుడిని అప్పగించాలని సూచన**
**ఈ కేసులో ఎవరిది తప్పో విచారణలో తేలుతుందన్న రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కిందిస్థాయి నుంచి పైకి వచ్చారని, కుమారుడి కారణంగా ఆయనకు తలవంపులు వచ్చాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసుపై ముఖ్యమంత్రి స్పందించారు. బండి భగీరథ్ పారిపోవడం తప్పని స్పష్టం చేశారు. బండి సంజయ్ బాధ్యత తీసుకుని తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలని సూచించారు. అలా చేస్తే బండి సంజయ్ గౌరవం మరింత పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఎలాంటి కేసులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, పారిపోతే సమస్యలకు పరిష్కారం దొరకదని ఆయన అన్నారు. తప్పయినా, ఒప్పయినా మొదట నిలబడి సమాధానం చెప్పగలగాలని అన్నారు. తక్షణమే కుమారుడిని పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని సూచించారు. ఈ కేసులో ఎవరిది తప్పో విచారణలో తేలుతుందని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**
**జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం**

**హైద్రాబాద్, 15 మే 2026 (జై భీమ్ న్యూస్)**

గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పేదలకు సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాకుండా వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీక అని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ, హౌసింగ్, ఫారెస్టు శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఐదు లక్షల రూపాయల వందశాతం సబ్సిడీతో పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మొదటి విడతలో మూడు లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తైందని తెలిపారు. ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, మరో రెండు లక్షల ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఐటిడిఎ ప్రాంతాలకు అదనంగా ఇళ్లు కేటాయించామని పేర్కొన్నారు. జూన్ 2న ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇళ్లు అందే వరకు మూడో, నాలుగో విడతలుగా కూడా ఈ పథకం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద రూ.20 వేల వరకు సహాయం పొందిన వారికి కూడా కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పైలట్ గ్రామాల్లో 600 చదరపు అడుగులకుపైగా నిర్మించిన ఇండ్ల బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదలు తమ గుడిసెల స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటే ఫారెస్టు అధికారులు లేదా సింగరేణి యాజమాన్యం ఎటువంటి ఆటంకాలు కలిగించరాదన్నారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టిని చెరువులు, కుంటల నుంచి తరలించడంలో రెవెన్యూ, పోలీసు శాఖలు సహకరించాలని కలెక్టర్లకు సూచించారు. డబుల్ బెడ్‌రూం కాలనీల్లో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న కాలనీల్లో లబ్ధిదారుల అసోసియేషన్ల ద్వారా పనులు వేగవంతం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుకను సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అధికంగా ఉన్న అటవీ భూములకు సంబంధించి రెవెన్యూ, ఫారెస్టు శాఖల మధ్య ఉన్న సరిహద్దు వివాదాలను జాయింట్ సర్వే ద్వారా శాశ్వతంగా పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ సాయంతో భూ సర్వేలు నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, దాసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, పి. బలరాం నాయక్, హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పీ. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహాత్ బాజ్‌పాయి, డాక్టర్ సత్య శారదా తదితరులు పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు





### ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్

**వరంగల్, 15 మే 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మామూనూర్ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం మామూనూర్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లు, నేరప్రవర్తన కలిగిన వ్యక్తులు చట్టబద్ధంగా ప్రవర్తించాలని సూచించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, గొడవలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చట్టాలను గౌరవిస్తూ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అనుమానాస్పద కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మద్యం, జూదం, అక్రమ వసూళ్లు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తమ పరిసరాల్లో ఎటువంటి నేర సంఘటన జరిగినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాజంలో గౌరవప్రదంగా జీవిస్తూ ఉపాధి పొందేందుకు ప్రయత్నించాలని, ఫోన్ నంబర్, చిరునామా లేదా ఇతర వ్యక్తిగత వివరాల్లో మార్పులు వచ్చినప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకుని చట్టానికి లోబడి జీవిస్తే సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవచ్చని, లేకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని డీసీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామూనూర్ ఏసీపీ వెంకటేష్, మామూనూర్, గీసుగొండ, ఏనుమాముల ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ యాదవ్, విశ్వేశ్వర్, సురేష్, సంగెం ఎస్ఐ వంశీకృష్ణ పాల్గొన్నారు.

# అమర స్థూపం నిర్మాణ యత్నం భగ్నం..

### ఏడుగురిని బైండోవర్ చేసిన పోలీసులు





**వరంగల్, 15 మే 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలం చింతగట్టు గ్రామంలో మావోయిస్టు పేరుతో అమర స్థూపం నిర్మించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకుని ఏడుగురిని బైండోవర్ చేశారు. ఈ విషయాన్ని కేయూసీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రవి కుమార్ వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, 2025 మే 21న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు బూర రాకేశ్‌కు సంబంధించిన కుటుంబ సభ్యులు గ్రామంలో అమర స్థూపం నిర్మించేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని నిర్మాణ పనులను నిలిపివేశారు. ఈ ఘటనలో బూర రంజిత్ కుమార్, బూర బాబు, బూర స్వరూప, బూర రేఖతో పాటు నిర్మాణ పనులు నిర్వహిస్తున్న తాపీ మేస్త్రీలు బామళ్లపల్లి రాజమల్లు, గోపనబోయిన మొగిలి, మేకల సురేష్‌లను అదుపులోకి తీసుకుని హసన్‌పర్తి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా చర్యలు చేపట్టారని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎస్. రవి కుమార్ పేర్కొన్నారు.

# మక్కజొన్న కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, 15 మే 2026 (జై భీమ్ న్యూస్)**



వరంగల్ జిల్లాలో మక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ ఏడాది మొత్తం 1,07,991 ఎకరాల్లో మక్క సాగు జరిగిందని, సుమారు 3,77,969 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 97,191.350 మెట్రిక్ టన్నుల మక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాదాపు 19,099 మంది రైతుల నుంచి రూ.233.25 కోట్ల విలువైన మక్కజొన్నను సేకరించినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ, తేమ పరీక్షలు, రవాణా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీసుకురావాలని కోరిన కలెక్టర్, కొనుగోళ్లలో పూర్తి పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# బండి సంజయ్‌కు భారీ ఊరట..

### ఆయనపై ఉన్న పోస్టులన్నీ తొలగించాలని కోర్టు ఆదేశం
### కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అనుకూలంగా సిటీ సివిల్ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు
### కుమారుడి పోక్సో కేసుతో ఆయన పేరును ముడిపెట్టొద్దని ఆదేశం
### సంబంధిత వీడియోలు, వార్తలను వెంటనే తొలగించాలని స్పష్టీకరణ
### గూగుల్, మెటా, ఎక్స్‌తో పాటు పలు మీడియా సంస్థలకు కోర్టు ఆదేశాలు
### ఉత్తర్వులు పాటించకపోతే కోర్టు ధిక్కరణ చర్యలు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన కుమారుడిపై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి, బండి సంజయ్ పేరును ముడిపెడుతూ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు, పోస్టులను తక్షణమే తొలగించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసు విషయంలో ఆయన పేరును ఎక్కడా ప్రస్తావించరాదని స్పష్టం చేసింది. తన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ బండి సంజయ్ నాంపల్లిలోని సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. గూగుల్, మెటా, ఎక్స్ కార్ప్‌తో పాటు పలు టీవీ ఛానెళ్లను ప్రతివాదులుగా చేర్చి ఆయన దావా వేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం, బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ఉన్న అన్ని రకాల కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. భవిష్యత్తులో కూడా ఈ కేసుకు సంబంధించి బండి సంజయ్ పేరుతో ఎలాంటి వార్తలు ప్రసారం చేయరాదని, ప్రచురించరాదని కోర్టు గట్టిగా ఆదేశించింది. ఈ ఉత్తర్వులను పాటించని పక్షంలో కోర్టు ధిక్కరణ చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించింది.



# తెలంగాణలోని ఈ గ్రామంలో గ్యాస్ సిలిండర్లకు పోలీసు కాపలా..!

### మహబూబ్‌నగర్ జిల్లాలో వంటగ్యాస్ సిలిండర్లకు పోలీసుల భద్రత
### దోపిడీ భయాల నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు
### ఇద్దరు ఎస్సైల పర్యవేక్షణలో ఇంటింటికీ సిలిండర్ల పంపిణీ
### సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ప్రజల నుంచి మిశ్రమ స్పందన
### గ్యాస్ సరఫరా వ్యవస్థలోని ఒత్తిడికి ఈ ఘటన నిదర్శనమని చర్చ

**మహబూబ్‌నగర్, జై భీమ్ న్యూస్**

మహబూబ్‌నగర్ జిల్లాలోని పెద్ద ముప్పారం గ్రామంలో ఓ విచిత్ర దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రముఖులకో, అత్యంత విలువైన వస్తువులకో కల్పించే తరహాలో.. వంటగ్యాస్ సిలిండర్ల పంపిణీకి పోలీసులు భారీ బందోబస్తు కల్పించారు. దోపిడీ జరగవచ్చన్న భయాల మధ్య సిలిండర్లతో వెళుతున్న వాహనానికి పోలీసు జీపులు ఎస్కార్ట్‌గా వెళ్లడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే, ఈ వారం పెద్ద ముప్పారం గ్రామంలో గ్యాస్ సిలిండర్లతో వస్తున్న ఆటో రిక్షాకు ముందు, వెనుక పోలీసు జీపులు రక్షణగా వెళ్లాయి. ఇద్దరు సబ్-ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతి లబ్ధిదారుడికి సిలిండర్ సురక్షితంగా అందేవరకు అధికారులు ఆటోతో పాటు గ్రామంలోని వీధులన్నీ తిరుగుతూ విధుల్లో ఉన్నారు. గతంలో గ్యాస్ కొరత ఏర్పడినప్పుడు డెలివరీ వాహనాలను అడ్డగించి సిలిండర్లను బలవంతంగా తీసుకెళ్లిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో, దోపిడీ జరగకుండా, అర్హులైన వారందరికీ సిలిండర్లు చేరేలా చూడాలన్న డీలర్ల అభ్యర్థన మేరకు పోలీసులు ఈ భద్రతను ఏర్పాటు చేశారు. పోలీసుల పహారాలో గ్యాస్ పంపిణీని చూసి గ్రామస్థులు ఆశ్చర్యపోయారు. ఈ ఘటనకు సంబంధించిన చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో ప్రజల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. వంట గ్యాస్‌కు కూడా పోలీసు భద్రత కల్పించాల్సిన దుస్థితి వచ్చిందా అని కొందరు ప్రశ్నిస్తుండగా, అక్రమాలకు అడ్డుకట్ట వేసి, సరైన పంపిణీ జరిగేలా చూస్తున్న పోలీసుల చర్యను మరికొందరు ప్రశంసించారు.

# కూలర్ ఆన్‌లో ఉండగా నీళ్లు పోస్తున్నారా?

### హైదరాబాద్‌లో ఏం జరిగిందో తెలిస్తే మళ్లీ అలా చేయరు!
### కూలర్‌లో నీళ్లు పోస్తూ వ్యక్తి మృతి
### ఏఎస్ రావు నగర్‌లో ఘటన
### కూలర్ ఆన్‌లో ఉండడం వల్లే ప్రమాదం
### వేసవిలో విద్యుత్ పరికరాలతో జాగ్రత్త

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఎయిర్ కూలర్‌లో నీళ్లు నింపుతుండగా కరెంట్ షాక్ తగిలి 54 ఏళ్ల వ్యక్తి మృతి చెందిన ఘటన హైదరాబాద్‌లోని ఏఎస్ రావునగర్‌లో జరిగింది. మృతుడిని కృష్ణగా గుర్తించారు. కూలర్ ఆన్‌లో ఉండగానే అందులో నీళ్లు పోయడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. నీళ్లు పోస్తున్న సమయంలో కృష్ణకు ఒక్కసారిగా కరెంట్ షాక్ తగలడంతో గట్టిగా కేకలు వేశారు. అది విన్న కుటుంబ సభ్యులు గదిలోకి పరుగెత్తుకు వచ్చారు. తీవ్రంగా గాయపడిన అతణ్ని చికిత్స కోసం వెంటనే దగ్గర్లోని హాస్పిటల్‌కు తరలించారు. అయితే ఆయన అప్పటికే మరణించినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. తెలంగాణలో ఇలాంటి విద్యుత్ ప్రమాదాలు ఇటీవల పెరిగిపోతున్నాయి. మే 9న మంచిర్యాల జిల్లాలో కూడా ఇదే తరహా ఘటనలో ఓ రైతు ప్రాణాలు కోల్పోయారు. బట్టలను ఇస్త్రీ చేసుకుంటుండగా కరెంట్ షాక్ తగిలి స్పృహ తప్పి పడిపోయారు. ఇస్త్రీ పెట్టె వైరింగ్‌లో ఉన్న లోపం వల్లే షాక్ తగిలిందని పోలీసులు తెలిపారు. ఆయనను హాస్పిటల్‌కు తరలించినా ఫలితం దక్కలేదు. ఘటనపై పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 194 కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వేసవి కాలంలో విద్యుత్ పరికరాలను వాడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పోక్సో కేసు: బండి భగీరథ్‌కు హైకోర్టులో చుక్కెదురు

### ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరణ
### అరెస్టు నుంచి రక్షణపై వచ్చే వారం నిర్ణయం వెలువరిస్తామన్న న్యాయస్థానం
### అర్ధరాత్రి వరకు సుదీర్ఘంగా సాగిన వాదనలు
### బాధితురాలి వాంగ్మూలం చూశాక ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టంచేసిన న్యాయమూర్తి



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు పోక్సో కేసులో తెలంగాణ హైకోర్టులో ఊరట లభించలేదు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం శుక్రవారం అర్ధరాత్రి వరకు సుదీర్ఘ విచారణ జరిపింది. ఈ దశలో ముందస్తు బెయిల్‌పై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని జస్టిస్ టి.మాధవీదేవి స్పష్టం చేశారు. అయితే, అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చే అంశంపై నిర్ణయాన్ని వచ్చే వారానికి వాయిదా వేశారు. శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి దాదాపు 12 గంటల వరకు ఇరుపక్షాల వాదనలను న్యాయమూర్తి విన్నారు. బాధితురాలి వాంగ్మూలాన్ని పరిశీలించిన తర్వాత ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పారు. దర్యాప్తునకు సహకరిస్తామని, అప్పటివరకూ అరెస్ట్ వంటి చర్యలు తీసుకోకుండా రక్షణ కల్పించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరగా న్యాయమూర్తి అందుకు నిరాకరించారు. పిటిషనర్‌ను ఇరికించేందుకే కఠిన సెక్షన్లు చేర్చారని, ఇది ఇరుపక్షాల అంగీకారంతో ఉన్న సంబంధమని, అది బెడిసికొట్టడంతోనే ఈ కేసు పెట్టారని భగీరథ్ తరఫు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదించారు. అయితే, ప్రాసిక్యూషన్ వాదనలు దీనికి భిన్నంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ రికార్డుల ప్రకారం బాధితురాలి వయసు 18 ఏళ్లలోపే ఉందని, ఆమె వాంగ్మూలం తర్వాత మరింత కఠినమైన పోక్సో సెక్షన్లు చేర్చామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు తెలిపారు. నిందితుడి తండ్రి కేంద్ర మంత్రి కావడంతో బెదిరింపులకు పాల్పడ్డారని బాధితురాలి తరఫు న్యాయవాది పప్పు నాగేశ్వరరావు ఆరోపించారు. ఈ కేసు విచారణ సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న దుష్ప్రచారంపై న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర ఉత్తర్వులపై నిర్ణయాన్ని వచ్చే వారానికి వాయిదా వేయడంతో ఈ కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది.

# బండి సంజయ్, కిషన్ రెడ్డి దొంగ ఓట్లతో గెలిచారు: మహేష్ కుమార్ గౌడ్

**ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని మహేష్ గౌడ్**
**గత ఎన్నికల్లో పారదర్శకత లోపించిందని ఆరోపణ**
**బెంగాల్ ఎన్నికలే దీనికి నిదర్శనమని వ్యాఖ్య**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడో దశ ఎస్ఐఆర్ నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో, శుక్రవారం కాంగ్రెస్ ప్రతినిధి బృందం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (జజుూ) సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో పారదర్శకత లోపించిందని, బెంగాల్ ఎన్నికలే దీనికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి 'దొంగ ఓట్ల' సహాయంతోనే గెలిచారని ఘాటుగా ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికలు లేనందున, ఈ సవరణ ప్రక్రియను తొందరపాటుతో కాకుండా ఏడాది పొడవునా పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత 25 ఏళ్లలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగినందున, ఈ ప్రక్రియను ఒకటిన్నర సంవత్సరం నుంచి నుంచి 2 ఏళ్ల పాటు దశలవారీగా చేపట్టాలి. బూత్ లెవల్ ఆఫీసర్లు (దీూా) జియో-ట్యాగ్ ఫొటోలతో కనీసం మూడుసార్లు గృహ సందర్శన చేసి భౌతిక ధృవీకరణ చేయాలి. ఓటును తొలగించే ముందు ఏడు రోజుల ముందస్తు రాతపూర్వక నోటీసు తప్పనిసరిగా ఇవ్వాలి. అభ్యంతరాల స్వీకరణకు కనీసం నెల రోజులు గడువు ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాజకీయ పార్టీలకు 2002 మరియు 2025 నాటి ఓటర్ల జాబితాల సాఫ్ట్ మరియు హార్డ్ కాపీలను అందించాలి. అబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ (ూూణ) జాబితాలను సకాలంలో పార్టీలకు అందజేయాలి. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఓట్లు తొలగిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 2002 తర్వాత రాష్ట్రానికి వలస వచ్చి, కనీసం రెండుసార్లు ఓటు వేసిన వారికి అఫిడవిట్ ప్రాతిపదికన ఓటు హక్కు కల్పించాలి. జనాభా గణన, ఎస్ఐఆర్ విధులను వేర్వేరు అధికారులు నిర్వహించాలి. ఒకే అధికారికి రెండు బాధ్యతలు అప్పగించకూడదని కాంగ్రెస్ నేతలు కోరారు.



## మెట్రోలో సాధారణ ప్రయాణికుడిలా తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

**ప్రజా రవాణా వినియోగంపై అవగాహన కల్పించేందుకు మెట్రోలో పయనం**
**ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని విన్నపం**
**ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని పిలుపు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హైదరాబాద్ మెట్రోలో సాధారణ ప్రయాణికుడిలా ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ప్రజా రవాణా వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఆయన తార్నాక నుంచి జూబ్లీహిల్స్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. వ్యక్తిగత కార్ల వాడకాన్ని తగ్గించి, మెట్రో, బస్సుల వంటి ప్రజా రవాణా వ్యవస్థలను ఉపయోగించడం ద్వారా దేశంపై పడే ఆర్థిక భారాన్ని (ఇంధన దిగుమతులు) తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించవచ్చని తెలిపారు. మెట్రోలో ప్రయాణికులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన, ప్రధాని మోదీ 'బాధ్యతాయుత జీవన విధానం' గురించి వివరించారు. అలాగే 'వోకల్ ఫర్ లోకల్' నినాదంలో భాగంగా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "దేశం కోసం.. భవిష్యత్తు కోసం.. మనందరి బాధ్యత" అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెప్పారు.

## నా పేరు వాడొద్దు... కోర్టును ఆశ్రయించిన బండి సంజయ్

**పోక్సో కేసులో తన పేరును ఉపయోగించకుండా చూడాలని పిటిషన్**
**ఇప్పటి వరకు వాడిన వీడియోలు తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి**
**తన కుమారుడి వివాదంలో తన పేరు ఉపయోగించకుండా ఉత్తర్వులివ్వాలన్న బండి సంజయ్**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. పోక్సో కేసులో భవిష్యత్తులో తన పేరును వాడకుండా చూడాలని పిటిషన్ వేశారు. అలాగే తన పేరుతో ఇప్పటి వరకు వాడిన వీడియోలను తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. తన కుమారుడిపై నమోదైన కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, కాబట్టి ఈ వివాదంలో తన పేరును ఎక్కడా ఉపయోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉండగా, బండి భగీరథ్ కేసులో బాలిక వివరాలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం కావడంపై కేసు నమోదైంది. బాలిక ఫొటోలు, వీడియోలు, తల్లిదండ్రుల వివరాల ప్రసారంపై కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ ఫిర్యాదు మేరకు సోషల్ మీడియా ఖాతాల నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపారు.

## ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప నాయకుడు, కానీ!: కవిత ఆసక్తికర వ్యాఖ్య

**కేసీఆర్ సీఎం అయ్యాక ప్రజలకు దూరమయ్యారన్న కవిత**
**పరిపాలన కాలంలో కేసీఆర్ యంత్రంలా పని చేశారని వ్యాఖ్య**
**అందుకే ఆయనకు ప్రజల భావోద్వేగాలు అర్థం కాలేదన్న కవిత**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ చాలా గొప్ప వ్యక్తి అని, అందులో ఎవరికీ అనుమానాలు లేవని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కానీ ఆయన ముఖ్యమంత్రి అయ్యాక ప్రజలకు క్రమంగా దూరమయ్యారని అన్నారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పరిపాలన కాలంలో కేసీఆర్ ఒక యంత్రంలా మాత్రమే పనిచేశారని అన్నారు. అందువల్లే ఆయనకు ప్రజల భావోద్వేగాలు అర్థం కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేతగా ఆయన ఎంతో కఠినంగా ఉండేవారని అన్నారు. కన్నబిడ్డగా సమస్యలు చెప్పుకునే అవకాశం తనకే ఇవ్వలేదని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకే అందుబాటులో లేని వ్యక్తి, ఇక సామాన్య ప్రజల కష్టాలను ఎలా వింటారని ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడి నుంచి ఒక యంత్రం లాంటి ముఖ్యమంత్రిగా మారిన తీరే ప్రస్తుత రాజకీయ పరిణామాలకు కారణమని అన్నారు.

## బండి బగీరథ్ వ్యవహారం.. లేఖ విడుదల చేసిన బాధితురాలి తల్లి

**బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు**
**శారీరక సంబంధాల కోసం తన కుమార్తెను ఒత్తిడి చేశాడన్న బాధితురాలి తల్లి**
**చాట్స్, మెసేజ్‌లు వంటి డిజిటల్ ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వెల్లడి**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో (ూజుూ) కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై బాధితురాలి తల్లి లేఖ విడుదల చేశారు. ఈ లేఖలో పలు సంచలన విషయాలను ఆమె వెల్లడించారు. తమది ఒక సాదాసీదా మధ్యతరగతి కుటుంబమని, ఎటువంటి రాజకీయ ప్రచారాల కోసం కాకుండా కేవలం తన కుమార్తెకు న్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ముందుకు వచ్చామని బాధితురాలి తల్లి స్పష్టం చేశారు. 2025లో బండి భగీరథ్‌తో తన కుమార్తెకు పరిచయం ఏర్పడిందని, ఆ తర్వాత అతడు ఆమెను శారీరక సంబంధాల కోసం తీవ్రంగా ఒత్తిడి చేశాడని ఆరోపించారు. ముఖ్యంగా 2025 డిసెంబర్ 31 రాత్రి మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌లో జరిగిన ఘటనలను ఆమె వివరించారు. అక్కడ మద్యం సేవించమని బలవంతం చేసి, తన కుమార్తె పట్ల భగీరథ్ అత్యంత అనుచితంగా ప్రవర్తించాడని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన చాట్స్, మెసేజ్‌లు వంటి అన్ని డిజిటల్ ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, నిందితుడు క్షమాపణలు కోరిన సందేశాలు కూడా అందులో ఉన్నాయని ఆమె వెల్లడించారు. ఈ ఏడాది మే 8న తాము పేట్ బషీరాబాద్ పోలీసులను ఆశ్రయించామని, మైనర్ బాలికకు సంబంధించిన కేసు అయినప్పటికీ ఫిర్యాదు నమోదు చేయడానికి పోలీసులు సుమారు ఐదు గంటల పాటు నిరీక్షించేలా చేశారని ఆమె పేర్కొన్నారు. తాము ఒత్తిడి చేసిన తర్వాతే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలిపారు. ఆపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుతో విచారణ వేగవంతమైందని చెప్పారు. ప్రస్తుతం భగీరథ్‌పై కఠినమైన నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. కాగా, పోలీసుల నోటీసులకు స్పందించిన భగీరథ్, విచారణకు హాజరయ్యేందుకు రెండు రోజుల సమయం కోరారు. ఈ వ్యవహారంలో పరోక్షంగా రాజీ ప్రయత్నాలు, బెదిరింపులు వచ్చాయని బాధితురాలి తల్లి ఆరోపించారు. ఏప్రిల్ 23న తాము స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసినప్పటికీ, తమకు భరోసా లభించకపోగా భయాందోళనలకు గురిచేశారని ఆమె లేఖలో పేర్కొన్నారు. తమ కుటుంబంపై రివర్స్ కేసులు (బ్లాక్‌మెయిల్ ఆరోపణలు) పెట్టి నిందితుల్లా చూపే ప్రయత్నం జరిగిందని వాపోయారు. ప్రస్తుతం తమకు సోషల్ మీడియాలో జరుగుతున్న టార్గెటింగ్ నుండి రక్షణ కల్పించాలని, స్వతంత్ర దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని ఆమె మహిళా కమిషన్, న్యాయవ్యవస్థను వేడుకున్నారు.

## మెదక్‌లో దొంగల బీభత్సం..

**ఒకే రాత్రి నాలుగు ఇళ్లలో చోరీ..**
**120 తులాల బంగారం అపహరణ**
**మెదక్ జిల్లా చీలపల్లి గ్రామంలో దొంగల బీభత్సం**
**ఒకే రాత్రి వరుసగా నాలుగు ఇళ్లలో చోరీలు**
**ఓ ఇంట్లో 120 తులాల బంగారం, కిలో వెండి అపహరణ**
**పెళ్లికి వెళ్లిన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న దుండగులు**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



మెదక్, జై భీమ్ న్యూస్

మెదక్ జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. పెద్దశంకరంపేట మండలం చీలపల్లి గ్రామంలో ఒకే రాత్రి వరుసగా నాలుగు ఇళ్లలో చొరబడి భారీగా బంగారం, వెండిని దోచుకెళ్లారు. ఈ ఘటనతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే... చీలపల్లి గ్రామానికి చెందిన రాయిని రాములు కుటుంబం ఒక వివాహ వేడుక కోసం ఊరెళ్లింది. ఇదే అదునుగా భావించిన దొంగలు, వారి ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాలో దాచిన సుమారు 120 తులాలకు పైగా బంగారు ఆభరణాలు, కిలో వెండిని అపహరించుకుపోయారు. ఉదయం ఇంటికి వచ్చిన పనిమనిషి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించి, యజమానులకు, పోలీసులకు సమాచారం అందించడంతో ఈ భారీ దోపిడీ విషయం వెలుగులోకి వచ్చింది. దొంగలు కేవలం రాములు ఇంటితో ఆగకుండా, అదే గ్రామంలోని మరో మూడు ఇళ్లలో కూడా చోరీలకు పాల్పడ్డారు. మాణిక్యరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో రెండు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సహాయంతో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఒకే రాత్రి నాలుగు ఇళ్లలో చోరీలు జరగడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## మానవ అక్రమ రవాణాపై ఆర్పీఎఫ్ ఉక్కుపాదం

**120 మంది చిన్నారులకు విముక్తి!**
**'నన్హే ఫరిస్తే' ఆపరేషన్‌లో 120 మంది చిన్నారులను రక్షించిన ఆర్పీఎఫ్**
**ప్రయాణికుల నుంచి దొంగిలించిన రూ.54 లక్షల సొత్తు రికవరీ**
**మర్చిపోయిన రూ.83 లక్షల విలువైన వస్తువులు ప్రయాణికులకు అందజేత**
**"నార్కోస్" ఆపరేషన్‌లో రూ.86 లక్షల విలువైన గంజాయి స్వాధీనం**
**వివిధ ఆపరేషన్లలో నేరస్థులను, అక్రమ రవాణాదారులను అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

మానవ అక్రమ రవాణాపై రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) ఉక్కుపాదం మోపింది. గత ఏప్రిల్ నెలలో 'నన్హే ఫరిస్తే' పేరుతో నిర్వహించిన స్పెషల్ ఆపరేషన్‌లో భాగంగా 120 మంది చిన్నారులను అక్రమార్కుల చెర నుంచి సురక్షితంగా కాపాడింది. వీరిలో 96 మంది బాలురు, 24 మంది బాలికలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రక్షించిన చిన్నారులందరినీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి (సీడబ్ల్యూసీ) అప్పగించారు. ఈ వివరాలను దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ వెల్లడించారు. ఆర్పీఎఫ్ నిర్వహించిన వివిధ భద్రతా కార్యక్రమాలు గణనీయమైన ఫలితాలను సాధించాయని ఆయన తెలిపారు. 'ఆపరేషన్ ఆహాత్'లో భాగంగా మరో ఐదుగురు బాలురను రక్షించి, ఇద్దరు మానవ అక్రమ రవాణాదారులను అరెస్టు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా, 'యాత్రి సురక్ష' ఆపరేషన్ ద్వారా 79 మంది నేరస్థులను అదుపులోకి తీసుకుని 71 కేసులు నమోదు చేశామన్నారు. వారి నుంచి రూ.54.52 లక్షల విలువైన దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ప్రయాణికులు మర్చిపోయిన వస్తువులను తిరిగి అందించే 'ఆపరేషన్ అమానత్' కింద రూ.83.35 లక్షల విలువైన 319 వస్తువులను గుర్తించి యజమానులకు అప్పగించారు. ఇక, 'నార్కోస్' ఆపరేషన్‌లో భాగంగా మత్తుపదార్థాల రవాణాను అడ్డుకుని, రూ.86.17 లక్షల విలువైన గంజాయిని పట్టుకున్నారు. ఈ ఘటనలో 16 మంది నిందితులను అరెస్టు చేసి, తదుపరి చర్యల నిమిత్తం జీఆర్పీకి అప్పగించినట్లు శ్రీధర్ పేర్కొన్నారు.

# నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!

వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతలో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది.ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్తా భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన



హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.

# చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?




చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

# అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే

మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.




# బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ



అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

# వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# టాలీవుడ్‌లో పర్సంటేజీ వివాదం.. స్పందించిన దిల్ రాజు

**సమస్యపై చర్చించి పరిష్కరించుకున్నామన్న దిల్ రాజు**
**ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య ఫిల్మ్ ఛాంబర్‌లో సమావేశం జరిగిందని వెల్లడి**
**ఎగ్జిబిటర్లు కోరుతున్న పర్సంటేజీ విధానానికి నిర్మాతలు సానుకూలంగా ఉన్నట్లు వెల్లడి**
**పెద్ది సినిమా ఆరోగ్యకరమైన వాతావరణంలో విడుదలవుతుందని హామీ**



ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య కొనసాగుతున్న పర్సంటేజీ విధానం వివాదంపై ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు స్పందించారు. ఈ సమస్యపై చర్చించి పరిష్కరించుకున్నామని తెలిపారు. ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య ఫిల్మ్ ఛాంబర్‌లో సమావేశం జరిగిందని, పర్సంటేజీ విధానంపై చర్చించామని అన్నారు. ఎగ్జిబిటర్లు కోరుతున్న పర్సంటేజీ విధానానికి నిర్మాతలు అభ్యంతరం చెప్పడం లేదని తెలిపారు. పర్సంటేజీ విధానానికి సంబంధించి ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని దిల్ రాజు అన్నారు. ఏ, బీ, సీ ఇలా ఆయా సెంటర్లలో థియేటర్‌ను బట్టి పర్సంటేజీని కమిటీ నిర్ణయిస్తుందని వెల్లడించారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' చిత్రం జూన్ 4న ఆరోగ్యకరమైన వాతావరణంలోనే విడుదలవుతుందని పేర్కొన్నారు. ఆ విషయంలో ఎలాంటి సందేహం అక్కరలేదని అన్నారు. మల్టీప్లెక్స్‌లో ఉన్నట్లే సింగిల్ స్క్రీన్‌లలో కూడా పర్సంటేజీ విధానం కావాలని, దీనికి అంగీకరించిన సినిమాలనే ప్రదర్శిస్తామని తెలంగాణ ఎగ్జిబిటర్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పర్సంటేజీ విధానంతో తమకు నష్టం కలుగుతుందని నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో విడుదల కానున్న 'పెద్ది' సినిమాను లక్ష్యంగా చేసుకుని ఈ డిమాండ్ తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ఈ క్రమంలో 'పెద్ది' సినిమా ఆరోగ్యకర వాతావరణంలో విడుదలవుతుందని దిల్ రాజు హామీ ఇచ్చారు.

# రామ్ చరణ్, బుచ్చిబాబు లాంగ్ డ్రైవ్

**ఇద్దరి మధ్య ఫన్నీ మూమెంట్స్**
**జూన్ 4న థియేటర్‌లలో పెద్ది సినిమా**
**ఈ నెల 18న పెద్ది ట్రైలర్ విడుదల**
**పెద్ది సినిమా చాలా బాగుంటుందన్న బుచ్చిబాబు**



పెద్ది ప్రమోషన్స్ ఊపందుకుంటున్నాయి. తాజాగా హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు లాంగ్ డ్రైవ్‌కు వెళ్లారు. చెర్రీ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం తెరకెక్కింది. ఈ సినిమా వచ్చే నెల 4వ తేదీన విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రచారంలో జోరు పెంచింది. ఇందులో భాగంగా రామ్ చరణ్, బుచ్చిబాబు కలిసి లాంగ్ డ్రైవ్‌కు వెళ్ళారు. ఈ సమయంలో వారు 'పెద్ది' చిత్రం విడుదల, ట్రైలర్ విడుదల గురించి మాట్లాడుకున్నారు. బిజీ షెడ్యూల్‌లో తనను రామ్ చరణ్ డ్రైవ్‌కు తీసుకువచ్చాడని బుచ్చిబాబు పేర్కొన్నారు. ఇందుకు రామ్ చరణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే సినిమా కచ్చితంగా ఎప్పుడు విడుదలవుతుందో చెప్పాలని రామ్ చరణ్ అడగడంతో, బుచ్చిబాబు స్పందిస్తూ, జూన్ 4న థియేటర్‌లలోకి వస్తుందని అన్నారు. ట్రైలర్ కూడా ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని రామ్ చరణ్ అడగ్గా... ఈ నెల 18న విడుదల చేస్తామని బుచ్చిబాబు సమాధానం చెప్పారు. పక్కాగా విడుదల చేస్తారా? అని రామ్ చరణ్ మరోసారి ప్రశ్నించగా, తప్పకుండా విడుదల చేస్తామని స్పష్టం చేశారు. బుచ్చిబాబు మాట్లాడుతూ, పెద్ది సినిమా చాలా బాగుంటుందని అన్నారు. ఇద్దరం ఎంతో మనసు పెట్టి దీనిని పూర్తి చేశామని అన్నారు. రామ్ చరణ్ పెద్ద స్టార్, ఆయన వద్దకు 'పెద్ది' వంటి మంచి కథతో వెళితే వెంటనే అంగీకరించారని తెలిపారు.

# మోదీ 'పిలుపు' బాటలో కమల్‌హాసన్

నిర్మాణ వ్యయాన్ని తగ్గించుకుందాం అంటూ విలక్షణ నటుడు కమల్ హాసన్ చిత్ర పరిశ్రమకు పిలుపునిచ్చారు. పశ్చిమాసియాలో సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ పొదుపు మంత్రం పాటించాలని దేశ ప్రజలకు పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే. తాజాగా చిత్ర పరిశ్రమకు కమల్ హాసన్ పిలుపు నివ్వడం గమనార్హం. అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా ఇంధనం, వాణిజ్యం, రవాణా, ఆర్థిక స్థిరత్వంపై ప్రపంచం ఒత్తిడిని ఎదుర్కొంటోందని అన్నారు. ఈ సంక్షోభం కారణంగా భారతీయ చిత్ర పరిశ్రమ కూడా ప్రభావితమవుతోందని అన్నారు. పెరుగుతున్న ఖర్చులు కేవలం సినిమా నిర్మాణాన్ని మాత్రమే ప్రభావితం చేయవని, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల కారణంగా మరికొన్ని నెలల్లో వినోదం కోసం వినియోగదారులు ఖర్చు చేసే విధానాలు మారవచ్చని అన్నారు. ఈ భారం నిర్మాతలు, కార్మికులు, థియేటర్లు, పంపిణీదారులు, ఫైనాన్షియర్లు, ఇలా వ్యవస్థపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.



# శర్వానంద్ సరసన ఛాన్స్ కొట్టేసిన మానస వారణాసి!

**శర్వానంద్, శ్రీను వైట్ల కాంబినేషన్లో సినిమా**
**టైమ్ ట్రావెల్ ఫిక్షన్ కథాంశం**
**మానసను ఖరారు చేసినట్టు సమాచారం**

టాలీవుడ్ స్టార్ శర్వానంద్, వరుస హిట్‌లతో దూసుకుపోతూ తన మార్కెట్‌ను పెంచుకుంటున్నారు. తాజాగా ఆయన సీనియర్ దర్శకుడు శ్రీనువైట్లతో చేతులు కలపడం ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. శ్రీనువైట్ల అంటేనే మనకు గుర్తొచ్చేది కడుపుబ్బ నవ్వించే వినోదం. అయితే ఈసారి ఆయన కేవలం కామెడీకే పరిమితం కాకుండా, దానికి 'టైమ్ ట్రావెల్' అనే సైన్స్ ఫిక్షన్ కాన్సెప్ట్‌ను జోడిస్తున్నారు. శర్వానంద్ టైమింగ్‌కు, శ్రీనువైట్ల మార్క్ హ్యూమర్‌కు తోడు సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త మేజిక్ జరుగుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జులైలో సెట్స్ పైకి వెళ్లనుంది. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో ఈ సినిమాను నిలపాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు తెరపడినట్లు కనిపిస్తోంది. మొదట స్టార్ హీరోయిన్ల పేర్లు వినిపించినప్పటికీ, చివరకు మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని ఖరారు చేసినట్లు సమాచారం. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో నటిగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న మానసకు, శర్వానంద్ పక్కన ఇది ఒక గోల్డెన్ ఛాన్స్ అని చెప్పాలి. ఈ కొత్త జోడీ వెండితెరపై ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఫీల్‌ను ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM